## తిరుమలలో విఐపిలకే ప్రాధాన్యం

తిరుమల,తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్‌మెంట్లో నిండి బయటకు క్యూలు కడుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు.తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రఇబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలను కోవడం సరికాదు.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :48 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 18-04-2025 | పేజీలు:4 వెల: 2.00


## రేవంత్ రెడ్డి లాంటి పిచ్చి సన్నాసి తప్ప.. చెరువును ఎవడూ తాకట్టు పెట్టడు



హైదరాబాద్: రేవంత్ చేసిన 10 వేల కుంభకోణం మీద తాము చెప్పిందే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హెచ్‌సీయూ భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందని వారం రోజుల క్రితమే చెప్పామన్నారు. సుప్రీంకోర్టు సాధికార కమిటీ హెచ్‌సీయూ భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'బుధవారం నాటి సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఉన్నాయి. అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్న వారికి నిన్నటి సుప్రీం కోర్టు తీర్పు ఒక గుణ పాఠం. సుప్రీంకోర్టు ఆదేశాలతో వేరే ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవాడు. కానీ రేవంత్ రెడ్డికి సిగ్గు లేదు కాబట్టి దులుపుకొని పోతున్నడు. హెచ్‌సీయూ భూముల కోసం పోరాడిన విద్యార్థులు, సామాజికవేత్తలకు అభినందనలు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు. కంచగచ్చిబౌలి భూమి వర్సిటీ ఆధీనంలో ఉన్నదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సాధికార కమిటీ చెప్పింది. ఆ భూములపై సుప్రీంకోర్టు చొరవ తీసుకోవాలని సూచించింది.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే పూర్తిస్థాయి విచారణ జరగాలి. ప్రధాని మోదీ ఒక్కోచోట ఒక్కోరకంగా మాట్లాడుతారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తున్నదని అన్నారు. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. సెంట్రల్ వర్సిటీ భూముల్లోకి ప్రభుత్వం బుల్డోజర్లను పంపి విధ్వంసం సృష్టిస్తున్నదని మోదీ చెప్పారు. హెచ్‌సీయూ భూములపై రేవంత్ రెడ్డి చేసిన కుంభకోణంపై మోదీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?. సుప్రీంకోర్టు నియమించిన సాధికార కమిటీ హెచ్‌సీయూ భూములపై కుంభకోణం జరిగిందని, విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని నిన్న నివేదిక ఇచ్చింది. ఈ కుంభకోణంపై మా పార్టీ తరఫున అన్ని ఆధారాలతో సహా లేఖ రాశాం. మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఈ కుంభకోణంపై విచారణకు ఆదేశించాలి. లేదంటే మోదీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని మేమే కాదు తెలంగాణ ప్రజలు కూడా అనుకుంటారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి. ప్రభుత్వ ఉత్తర్వులను టీజీఐఐసీ తుంగలో తొక్కిందని సాధికార కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. చెరువలను కూడా తనఖా పెట్టారని నివేదికలో పేర్కొంది. రేవంత్ రెడ్డి లాంటి పిచ్చి సన్నాసి తప్ప చెరువును ఎవడు తాకట్టు పెట్టడు. రేవంత్ ప్రభుత్వాన్ని కాపాడేందుకు బీజేపీ నేతలు ఎందుకు ప్రయత్నిస్తున్నారని' ప్రశ్నించారు.వన్యప్రాణులు చనిపోయాయంటే ఏఐ వీడియోలంటూ కేసులు పెట్టారు. రేవంత్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు, పోలీసుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం. కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. ఆర్థిక దోపిడీ, పర్యావరణపై దాడి విషయంలో ప్రధాని మోదీ స్పందించాలి. చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి బయటకు వచ్చి మాట్లాడాలి.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై 'రేవంత్ రెడ్డి ఐదేండ్లు అధికారంలో ఉండాలి. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే కర్మ మాకు లేదు. ప్రజలకు కోపం వస్తే బంగ్లాదేశ్‌లో లాగా వాళ్లే రోడ్డెక్కి ప్రభుత్వాన్ని తొక్కుతారు. పెద్ద పెద్ద నియంతలే కొట్టుకుపోయారు.. రేవంత్ రెడ్డి ఎంత?. ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం. మా దగ్గర కూడా ప్రజలు వచ్చి ప్రభుత్వాన్ని కూల్చేయాలని చెప్తున్నారు. కానీ ఈ ఐదేండ్లు రేవంత్ రెడ్డే అధికారంలో ఉండాలి. అప్పుడే ఇంకో 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలంటే భయపడతారు. ఫార్ములా–ఈ కేసులో మంత్రిగా విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు తాను ఎప్పుడూ అధికారులను బలిపశువులను చేయలేదు. రాజకీయం అంటే అట్ల చేయాలి.. అంతే కానీ మంచి జరిగితే నాది చెడు జరిగితే అధికారుల మీద నెట్టే కుసంస్కారం మా పార్టీకి లేదు' అని కేటీఆర్ అన్నారు.

## గాంధీ కుటుంబం మీద అవినీతి ముద్ర వేయాలని కుట్ర జరుగుతోంది



హైదరాబాద్, హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ధర్నాలో పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్ సహా అనేకమంది కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తీసుకొచ్చిన కుల గణన అజెండా మోడికి గుదిబండలా మారింది. అందుకే గాంధీ కుటుంబంపై కుట్రలు చేస్తున్నాడు. సొంత పార్టీ పత్రికకు కాంగ్రెస్ అప్పు ఇచ్చిందంటే అది మనమే మన సంస్థకు డబ్బులు ఇచ్చినట్టే. ఇందులో మనీ లాండరింగ్ ఎక్కడ ఉందో మాకు అర్థం కావడం లేదని అన్నారు. గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా అణచివేయాలనే కుట్రగా ఈ కేసులను వాడుతున్నారని ఆరోపించారు.అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. %జుణ% ఛార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పేర్లు చేర్చడంలో మోడీ భయం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ప్రభుత్వం ఏర్పరచుకున్న మోడీ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భయపడుతున్నాడని, అందుకే గాంధీ కుటుంబంపై అవినీతి ముద్ర వేయాలని చూస్తున్నారని విమర్శించారు.ఇక మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు మోడీ దిగుతున్నాడని అన్నారు. చట్టం అంటే రాజ్యాంగాన్ని గౌరవించడం. బీజేపీ లీడర్ కిషన్ రెడ్డి మాకు చట్టం గురించి ఉపదేశించాల్సిన అవసరం లేదని అన్నారు. విచారణను ఎవరూ అడ్డుకోవడం లేదని, మేము మీ పార్టీ లాగా మూరు?లు కాదని మరిచిపోవద్దన్నారు. ఈ ధర్నా కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. మోదీ ప్రభుత్వంపై విమర్శలతోపాటు, గాంధీ కుటుంబానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు తమ గొంతు ఎత్తారు.

## జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను వేగవంతం చేసిన కమలం పార్టీ..



న్యూఢిల్లీ,బీజేపీ తదుపరి జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను కమలం పార్టీ వేగవంతం చేసింది. ఈ నెల చివరి నాటికి కమలం పార్టీకి కొత్త సారథి రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే, ఇప్పటికే 14 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఆయా రాష్ట్ర అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు.కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల అధ్యక్షుల పేర్లు ఖరారు కావాల్సి ఉంది. ఇందుకోసం పార్టీ అగ్రనాయకత్వం విస్తృత చర్చలు జరుపుతోంది. ఈ రాష్ట్రాలకు రెండు, మూడు రోజుల్లో అధ్యక్షులను నియమించే అవకాశం ఉంది. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడి నియామక ప్రక్రియను చేపట్టనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ నెలాఖరికి లేదా వచ్చే నెల ఆరంభంలో ఈ ప్రక్రియ పూర్తి కానున్నట్లు పార్టీ అంతర్గత వ్యక్తుల ద్వారా తెలిసింది.కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు.బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యానాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు. జేపీ నడ్డా 2020 జనవరి 20న పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## నటుడు దళపతి విజయ్‌పై ఫత్వా జారీచేసిన ముస్లిం బోర్డు



చెన్నై:తమిళ వెట్రి కళగం అధినేత, నటుడు దళపతి విజయ్‌పై ఉత్తరప్రదేశ్‌లోని బరేలీకి చెందిన సున్నీ ముస్లిం సంస్థ ఫత్వాజారీ చేసింది. ఆల్ ఇండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు, చష్మే దారుల్ ఇఫ్తా చీఫ్ ముఫ్తీ మౌలానా షహాబుద్దీన్ రజ్వీ బరేలీ ఈ ఫత్వాను జారీ చేశారు. విజయ్ ముస్లిం వ్యతిరేకి అని, అతని నేపథ్యం.. అతడి గత చర్యలు ఇస్లాంకు వ్యతిరేకంగా ఉన్నాయని ఫత్వాలో పేర్కొన్నారు. ఇఫ్తార్ విందుకు మద్యం తాగే వారిని, జూదగాళ్లను ఆహ్వానించడం నేరమే కాకుండా పాపమని పేర్కొన్న బోర్డు.. ఇలాంటి వ్యక్తులను నమ్మవద్దని, మత పరమైన కార్యకలాపాలకు అటువంటి వారిని ఆహ్వానించవద్దని తమిళనాడు ముస్లింలను కోరింది.మౌలానా రజ్వీ మాట్లాడుతూ.. సినిమాల ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ ముస్లిం సెంటిమెంట్‌ను ఉపయోగించుకుంటున్నాడని ఆరోపించారు. విజయ్ గత చరిత్ర చూస్తే ఆయన ముస్లిం వ్యతిరేకి అన్న విషయం అర్థమవుతుందని పేర్కొన్నారు. 'ది బీస్ట్' చిత్రంలో ముస్లింలను, ముస్లిం సమాజాన్ని మొత్తంగా ఉగ్రవాదులుగా, తీవ్రవాదులుగా చూపించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆ సినిమాలో ముస్లింలను రాక్షసులుగా, దయ్యాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చి ఓట్ల కోసం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.మద్యం ప్రియులు, అల్లరి మూకలను ఇఫ్తార్ విందుకు ఆహ్వానించడం ద్వారా విజయ్ రంజాన్ మాసం యొక్క పవిత్రతను దిగజార్చారని రజ్వీ పేర్కొన్నారు. ఆహ్వానించబడిన వారు ఉపవాసం పాటించలేదని, ఇస్లాం యొక్క ఆచారాలను అనుసరించలేదని ఆయన తెలిపారు. కాబట్టి, తమిళనాడులోని సున్నీ ముస్లింలు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ముస్లింలు విజయ్‌కు దూరంగా ఉండాలని, ఆయన నిర్వహించే కార్యక్రమాలకు హాజరు కావద్దని, అలాగే వారి మతపరమైన కార్యక్రమాలకు ఆయనను ఆహ్వానించవద్దని రజ్వీ విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీ ది క్షమించే గుణం: జగ్గారెడ్డి



సంగారెడ్డి, ఏప్రిల్ 17 : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో రాహుల్ గాంధీ కుటుంబీకులు ఎనలేని ఉద్యమాలు చేశారని, నేటికీ రాహుల్ గాంధీ అదే బాటలో నడుస్తూ క్షమించే గుణాన్ని కలిగి ఉన్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జి షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీకి ఉన్న క్షమించే గుణం ఎవరికీ లేదని, మోడీ, అమిత్ షాలది కుట్ర గుణమని మండిపడ్డారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ఎందుకు ప్రధానమంత్రి చేయలేదని ఆర్ఎస్ఎస్ నాయకులను నాయకులను ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కానీ తమ నాయకులు రాహుల్ గాంధీ సోనియా గాంధీలు పది సంవత్సరాలు మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసిన ఘనత వారికి దక్కిందన్నారు.ఈ చర్యలతో బీజేపీ నాయకుల వైఖరి నక్కకి నాగలోకానికి ఉన్న తేడా తెలుస్తుందన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు తాను ఒకటే సమాధానం చెబుతున్నానని, రాహుల్ గాంధీ ముత్తాత మోతీ లాల్ నెహ్రూ ఇంటి దర్వాజాలు, కిటికీలు, స్తంభాల విలువ చేయవు మీరు చేసిన అవినీతి ఆరోపణలు అని అన్నారు.నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోడీ, అమిత్ షాలు అప్పటికి పుట్టలేదని, స్వాతంత్ర ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర ఏమిటని ప్రశ్నించారు. స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో పోరాట పటిమను ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని గుర్తు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు అనంత కిషన్, జార్జ్, ఆంజనేయులు, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లేరు వాసులకు సుప్రీంకోర్టులో ఊరట..



న్యూఢిల్లీ,కొల్లేరు వాసులకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనే నమ్మకం పెరుగుతుంది. కొల్లేరు ప్రాంత జిరాయితీ భూముల యజమానులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది.కొల్లేరు వివాదానికి కారణమవుతున్న అంశాలపై 12 వారాల్లో నివేదిక ఇవ్వాలని కేంద్ర సాధికార సంస్థకు అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దీంతో దశాబ్దాలుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలకి పరిష్కారం దొరుకుతుందనే ఆశతో కొల్లేరు వాసులు ఉన్నారు.కొల్లేరు ప్రాంతంలో 5వ కాంటూరు పరిధిలో ఉన్న ఆక్రమణలు తొలగించి సరస్సు సరిహద్దులు నిర్ధారించాలంటూ 2008లో సుప్రీం ఆదేశించినా.. అమలు చేయకపోవడంతో కాకినాడకు చెందిన మృత్యుంజయ రావు అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో ఎలాంటి ఆక్రమణలు, సహజ సిద్ధ నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు ఉండరాదని.. కొల్లేరులో ఉన్న వాస్తవ పరిస్థితులను నివేదిక ఇవ్వాలంటూ గత ఏడాది డిసెంబర్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ.. 2006 తర్వాత ఆక్రమణలూ తొలగించామని, తిరిగి ఆక్రమణలు చోటు చేసుకోవడంతో వాటిని తొలగించే పనిలో ఉన్నట్టుగా స్పష్టం చేసింది. ఇదే సమయంలో ం5 కాంటూరు పరిధికంటే అదనంగా భూములు ధ్వంసం చేశారని, ప్రైవేటు, జిరాయితీ భూములకు పరిహారం చెల్లించకుండానే ధ్వంసం చేశారని భూ యజమానులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.ఇంప్లీడ్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్‌గవాయి, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కొల్లేరులో క్షేత్రస్థాయి పరిస్థితి ఏంటి?, ం5 కాంటూర్ పరిధిలో జిరాయితీ భూములు ఉన్నాయా?, కొల్లేరును వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా ప్రకటించినప్పుడు దాని పరిధిలోకి వచ్చే ప్రైవేటు జిరాయితీ భూముల హక్కులను చట్టపరంగా నిర్ధారించారా? లేదా? అన్నదానిపై 12 వారాల్లోపు నివేదికఇవ్వాలని కేంద్ర సాధికార సంస్థకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ 12 వారాలకు వాయిదా వేసింది.తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో కొల్లేరు గ్రామాల ప్రజలకు ఊరట లభించినట్లు అయింది. దశాబ్దాల కాలంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. కొల్లేరును వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా ప్రకటించినప్పుడు దాని పరిధిలోకి వచ్చే ప్రైవేటు జిరాయితీ భూముల హక్కులను చట్టపరంగా నిర్ధారించారా? లేదా? అనే విషయంపై లోతైన అధ్యయనం జరిగితే అక్కడ నష్టపోయిన జిరాయితీ భూముల సాగుదారులకు, ప్రైవేటు భూముల యజమానులకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఉన్నారు.

## గాంధీభవన్ ముట్టడించిన కాంట్రాక్ట్ లెక్చరర్లు



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు.మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీచర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటుంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు.

## సంపాదకీయం

శుక్రవారం 18-04-2025

# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శతృవులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరవే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# ఆ రెండు పార్టీల్లో నాయకత్వ సంక్షోభం



న్యూఢిల్లీ,డొనాల్డ్ ట్రంప్ తన సుంకాలను ప్రకటించినప్పటి నుండి ప్రపంచం గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటోంది. భయంకరమైన అనిశ్చితిలో మునిగిపోయిం ది.మెక్సికో వంటి చిన్నదేశాలు సైతం ట్రంప్ ధోరణులను ఎండగడుతూ ఎదురు దాడులకు దిగుతున్నారు. కానీ, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత దేశ నాయకులు మాత్రం నిస్తేజంగా కనిపిస్తున్నారు. తమ రాజకీయ మనుగడ కోసం దగ్గరిదారులు వెతుకుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత వారం తన నియోజక వర్గాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎక్కువగా ఆధ్యాత్మిక పోస్టులను సోషల్ మీడియాలో చేశారు. మహావీర్ జయంతి నాడు, 'భగవాన్ మహావీర్ ఆదర్శాలు నాతో సహా లెక్కలేనన్ని మందికి ఎంతో స్ఫూర్తినిచ్చాయి' అని పోస్ట్ చేశారు.వారణాసి నుండి, ప్రధానమంత్రి హనుమంతుడి జన్మదినం నాడు సంకట్ మోచన్ మందిరాన్ని సందర్శించగలిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ విశ్వనాథుని ఆశీర్వాదాలు తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడానికి తనను ఎలా ప్రేరేపించాయో చెప్పారు. కొత్త వక్ఫ్ చట్టం, ప్రభుత్వం సాధించిన విజయాలు వంటి అంతర్గత అంశాలపై కొన్ని రాజకీయ అంశాలను కూడా ప్రస్తావించినా ప్రపంచాన్ని ఆర్థిక గందరగోళానికి నెట్టివేస్తున్న తన 'మిత్రుడు' ట్రంప్ గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోతున్నారు. ట్రంప్ సుంకాల ప్రభావం గురించి ప్రతిపక్షాలు కోరినా పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సాహసింపలేదు. ఈ గందరగోళం నుండి భారతదేశ ప్రజలకు తగు రక్షణ కల్పిస్తానని ఒక్కసారి కూడా భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. మరోవంక, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 84వ సమావేశంలో పాల్గొంటూ సుదీర్ఘమైన, ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు గాని అందులో కూడా ఈ సుంకాల గురించి ప్రస్తావించలేదు. కులజనాభా గణన, 50 శాతం పరిమితికి మించి దిగువ కులాలకు రిజర్వేషన్లు, దళితులు, ఒబిసిలు, గిరిజనులు నరేంద్ర మోడీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం కారణంగా ఆర్థికంగా ఎదగలేకపోవడం వంటి అంశాలకు పరిమితమయ్యారు. సుంకాలను ప్రస్తావించినా ట్రంప్ తన స్నేహితుడు మోడీని ఎలా నిరాశపరిచాడో ఎగతాళి చేయడానికి పరిమితమయ్యారు. తన సమక్షంలోనే డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే తన ప్రణాళికల గురించి చెబుతున్నా ప్రధాని నిశ్శబ్దంగా కుర్చున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో అటు బిజెపిలో మోడ, ఇటు కాంగ్రెస్‌లో రాహుల్ గాంధీ నాయకత్వాల పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. మరో నాయకత్వం వైపు ఆయా పార్టీ శ్రేణులు చూస్తున్నారు.దానితో వారిద్దరూ దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పట్ల దృష్టి సారించే పరిస్థితులలో లేరని చెప్పవచ్చు. అంతకు ముందే ప్రధాని మోడీ నాగ్‌పూర్ పర్యటన సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి, ఆ సంస్థ నాయకత్వంతో ఏర్పడిన అగాధాన్ని పూడ్చుకునే ప్రయత్నం చేశారనే వార్తలు వచ్చాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి సంస్థాగతంగా బలం పుంజుకుందని, గతంలో మాదిరిగా తమకు ఆర్ఎస్ఎస్ అండదండలు అవసరం లేదని, తమ వ్యవహారాలను తామే చూసుకోగలమని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఒక ఇంటర్వ్యూలో పేర్కొనడం సంఘ్‌పరివార్‌లో కలకలం రేపింది. దాని ప్రభావంతోనే 400 సీట్లతో గెలుస్తామని 'మోడీ గ్యారంటీ'గా చెప్పుకొంటూ ఎంతగా ప్రచారం చేసుకున్నా, 240 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటుకు టిడిపి, జెడి(యు) వంటి పక్షాలపై ఆధార పడాల్సివచ్చింది. ఇక మోడీ సారథ్యంలో బిజెపికి భవిష్యత్ లేదనే అభిప్రాయాలు బలం పుంజుకొని వస్తున్నాయి. ఆ తర్వాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అసంభవం అనుకున్న విజయాలను బిజెపి సాధించడం వెనుక ఆర్ఎస్ఎస్ కార్యకర్తల వ్యూహాత్మక పనితీరే కారణం అని స్పష్టం కావడంతో ఇప్పుడు తమ భవిష్యత్ గురించి బిజెపి నేతలు ఆ సంస్థ వైపు చూడటం ప్రారంభించారు.గతంలో ప్రధాన మంత్రిగా పలు సందర్భాలలో నాగ్‌పూర్ సందర్శించిన మోడీ ఏనాడూ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించే ప్రయత్నం చేయలేదు. అందుకనే 12 ఏళ్ళ తర్వాత ఇపుడు సందర్శించడం, ఈ సందర్భంగా తమ పరిపాలన తీరుపై పలు ప్రశ్నలను ఎదుర్కోవాల్సి రావడంతో ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తున్నది. కొన్ని అంశాలపై గతంలో సైతం ఆర్ఎస్ఎస్– బిజెపిల మధ్య అంతరాలు ఏర్పడినప్పటికీ వాజపేయి హయాంలో పరస్పరం చర్చల ద్వారా అపరిష్కరించుకొనే వారు. నాటి ఆర్ఎస్ఎస్ అధినేత సుదర్శన్ నేరుగా వాజపేయిని కలిసి పరిష్కారం కనుగొనేవారు. ఏనాడూ సుదర్శన్ సూచనలను వాజపేయి పక్కనపెట్టిన ఉదంతాలు లేవు. వాజపేయి తన మంత్రివర్గంలో జస్వంత్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా తీసుకోవాలని రాష్ట్రపతి భవన్ మంత్రుల జాబితాను పంపిన అనంతరం సుదర్శన్ కలిసి ఎన్నికల్లో ఓటమి చెందిన వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు వెడతాయని వారిస్తే, వంటనే ఆ పేరు మార్చారు. కానీ మోడీ తన మొదటి మంత్రివర్గంలో ఎన్నికల్లో ఓటమి చెందిన అరుణ్ జైట్లీ వంటి వారిని ఏకపక్షంగా తీసుకున్నారు.గత 11 ఏళ్ళల్లో ఏనాడూ వ్యక్తిగతంగా ఆర్ఎస్ఎస్ అధినేత డా. మోహన్ భగవత్‌తో కలిసి విధానపర అంశాలపై మోడీ సమాలోచనలు జరిపిన ఉదంతాలు లేవు. అందుకనే నేడు తమ మధ్య అగాధం ఏర్పడినట్లు గ్రహించినట్లు కనిపిస్తున్నది. దేశంలో అన్నిరాజకీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారాయని భావిస్తున్న సమయంలో ఏకైక ప్రజాస్వామ్య పార్టీగా భావిస్తున్న బిజెపిలో సంస్థాగత ఎన్నికలలో ఏర్పడిన ప్రతిష్టంభన ఈ సందర్భంగా మోడీ నాయకత్వంపై నీలినీడలు ప్రసరింపచేస్తున్నాయి. బిజెపి అధ్యక్ష పదవి కాలపరిమితి మూడేళ్లు మాత్రమే. కానీ గత 11 ఏళ్ళల్లో ఇద్దరు మాత్రమే అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడి కాలపరిమితి గత ఏడాది ప్రారంభంలోనే పూర్తయినా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొనే సాహసం చేయలేక పోతున్నారు. 75 సంవత్సరాలకు పదవులను త్యజించాలనే వరవడిని ఏర్పాటు చేసిన మోడీ ఇప్పుడు తానే ఆ పరిస్థితి ఎదుర్కోవాల్సి రావడం ఈ ప్రతిష్టంభనకు మూల కారణంగా కనిపిస్తోంది. కొత్త ప్రధాని విషయం తేలితే గాని, కొత్త అధ్యక్షుడి విషయం తేలదని చెబుతున్నారు. గతంలో బిజెపిలో సంస్థాగత కార్యక్రమాలు నియమబద్ధంగా జరుగుతూ ఉండెడివి. ప్రతి ఏడాది రెండు సార్లు జాతీయ మండలి, మరో రెండు సార్లు జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతూ ఉండెడివి. కానీ ఇప్పుడు మొక్కుబడిగా మాత్రమే జరుగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఇప్పటివరకు బిజెపి పార్లమెంటరీ సమావేశం జరగకపోవడం గమనార్హం. సభ నాయకుడిని ఓ పార్టీ ఎంపిలు ఎన్నుకొని, ప్రభుత్వం ఏర్పాటుకు ఇతర పార్టీల మద్దతు తీసుకోవడం ప్రజాస్వామ్యంలో ఆనవాయితీ. కానీ మొదటిసారిగా, గత ఏడాది మోడీని ఎన్నికల అనంతరం తమ నాయకుడిగా బిజెపి ఎంపిలు కాకుండా ఎన్‌డిఎ ఎంపిలు ఉమ్మడిగా ఎన్నుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రతి బుధవారం జరిగే బిజెపి ఎంపిల సమావేశానికి బదులుగా ఇప్పుడు ఎన్‌డిఎ ఎంపిల సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి ఎంపిల సమావేశాలు జరిపితే ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు కురిపించేందుకు సిద్ధంగా కొందరు పార్టీ ఎంపిలు ఉన్నారనే భయంతోనే ఈ విధంగా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.మోడీ బలమైన నాయకుడిగా అంతర్జాతీయంగా ప్రచారం పొందారు. రాజకీయంగా ఆయన ప్రభుత్వానికి అడ్డు అంటూ లేదు. అయినప్పటికీ కీలకమైన సమస్యలపై ఈ ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడం లేదనే విమర్శలు చెలరేగుతున్నాయి. మణిపూర్‌లో రెండేళ్లుగా రావణకాష్ఠంగా చెలరేగుతున్న హింసాయుత సంఘటనల విషయంలో, ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో మొత్తం పాలనా యంత్రాంగం కేంద్రం కనుసన్నలలో నడుస్తున్నా దాదాపు ప్రతిరోజూ ఉగ్రవాదులతో కాల్పులు జరుగుతూ ఉండటం, ఎప్పుడో సమాధి అయినా ఖలిస్థాన్ తీవ్రవాదం తిరిగి పడగ విప్పడం, ఉత్తరాదిన రైతులలో అసంతృప్తి కొనసాగుతూ ఉండడం.. సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వ సామర్థ్యంపై ప్రశ్నలను తలెత్తే విధంగా చేస్తున్నది. మరోవంక, కాంగ్రెస్‌లో బాధ్యత లేకుండా పెత్తనం చెలాయింప చూస్తే రాహుల్ గాంధీ నాయకత్వం పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయానికి బిజెపి అనుసరించిన ఎత్తుగడల ప్రభావం ఒక కారణమైతే, రాహుల్ బృందం అనుసరించిన అసమర్థ విధానాలు మరో కారణంగా ఆ పార్టీ నేతలు గుర్తిస్తున్నారు. అందుకనే ప్రియాంక గాంధీని కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా చేయాలనే డిమాండ్ బయలుదేరుతుంది. అయితే ఆమె నాయకత్వ సామర్థ్యం కూడా ఇప్పటివరకు నిరూపితం కాలేదు.చివరకు ఆమె భర్త కూడా పార్టీ కోరితే రాజకీయ ప్రవేశం చేస్తా అంటూ చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు.

# అల్లర్లకు చిరునామా బెంగాల్



కోల్‌కతా :పశ్చిమ బెంగాల్‌లో ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న వివాదాలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమిస్తున్నాయి. నిరుడు పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు, గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసు ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేస్తుండగా, గోరుచుట్టుపై రోకటిపోటులా తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి.వారం రోజుల క్రితం వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షిదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడుకుతున్నాయి. ఈ అల్లర్లకు ఇప్పటికే ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అల్లర్ల మాట అలా ఉంచితే, రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలకోసం పాకులాడుతూ, జరిగిన సంఘటనకు బాధ్యత మీదంటే మీదేనంటూ దుమ్మెత్తి పోసుకుంటున్నాయి.బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా దాన్ని ప్రభుత్వ తప్పిదంగా అభివర్ణించే బిజెపి ఈసారి కూడా అదే పాట పాడింది. ఇటీవల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడ ఇదని కమలనాథులు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాలనే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడంలేదు సరికదా మరింత పేట్రేగిపోతున్నారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షిదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం.ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంటప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం. గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షిదాబాద్ భగ్గుమంది.ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం అల్లర్ల విషయంలో బాధ్యత విస్మరించి స్వప్రయోజనాలకోసం పాకులాడుతూండటంతో పౌరులే ముందుకొచ్చి బెంగాల్ పరిస్థితిపై జోక్యం చేసుకోవలసిందిగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఈ మేరకు హైకోర్టు జోక్యం చేసుకుని, తక్షణం రాష్ట్రానికి కేంద్ర భద్రతా బలగాలను పంపించాలంటూ ఆదేశించడం గమనార్హం. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అలాగే, సమాజంలో ఒక వర్గాన్ని బుజ్జగించేందుకుగాను వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి చెప్పడం ప్రజాస్వామిక వ్యవస్థనే పరిహాసం చేసే విధంగా ఉంది. పార్లమెంటు చేసిన చట్టాలను మరో మాట లేకుండా అమలు చేయవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదే. ఈ విషయంలో రాష్ట్రాలకు ఎలాంటి మినహాయింపులూ ఉండవు. అలాంటప్పుడు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారు? ప్రతిపక్షాల ఆరోపణలను వమ్ము చేసేందుకు దీదీ ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవలసిన అవసరం ఉంది. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు వాంఛనీయం కాదు.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న గ్రంధి..

అమరావతి, భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ దారెటు? వైసీపీకి రాజీనామా చేసిన ఆయన సైలెంట్ గా ఉండడం వెనుక ఉన్న కారణాలేంటి? ఇంతకీ గ్రంథి శ్రీనివాస్ ఏ పార్టీలో చేరతారంటూ భీమవరంలో ఆసక్తికరంగా చర్చ జరుగుతుందట. ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెప్పిన గ్రంథి అడుగులు కూటమివైపే అన్న చర్చ సైతం జిల్లా రాజకీయాల్లో నడుస్తోందట. అంతేకాదు%ొా%వచ్చే మే నెలలో ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకోబోతున్నరన్న టాక్ సైతం ఏపీ పాలిటిక్స్ లో జోరుగా సాగుతోంది. ఇంతకీ గ్రంథి శ్రీనివాస్ మౌనం వెనకున్న పరమార్థమేంటో?

గ్రంథి రాజకీయ భవిష్యత్ పై రకరకాల చర్చలు..

వైసీపీకి గుడ్ బై చెప్పి ప్రస్తుతం సైలెన్స్ మెయింటేన్ చేస్తున్న భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ ఏ పార్టీలో చేరబోతున్నారంటూ ఏపీ పాలిటిక్స్ లో తెగ చర్చనడుస్తోంది. ఎందుకంటే ఆయన రాజకీయ భవిష్యత్ పై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఆయన సైలెన్స్ వెనకున్న అర్థమేంటో అర్థంకాక భీమవరం లీడర్స్ అయోమయంలో పడుతున్నారంట.

బీజేపీలో చేరితే బాగుంటుందని సూచనలు..

గతంలో ప్రజారాజ్యం పార్టీలో పని చేసిన పరిచయాలతో తిరిగి మళ్లీ జనసేనలో చేరే అవకాశం ఉందంటూ ఆయన అనుచరులు భావిస్తున్నారట. అయితే భవిష్యత్తులో రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీలో చేరితే బాగుంటుందని మరికొంతమంది ఆయనకు సూచనలు చేస్తున్నారంట.ఒకవేళ టీడీపీలో చేరినా పోటీ ఎక్కువగా ఉండటంతో జనసేన లేదా బీజేపీలో చేరితేనే రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని ఆయన సన్నిహితులు సూచిస్తున్నారని తెలుస్తుంది. అనుచరుల ఆలోచనలు ఇలా ఉంటే..గ్రంథి శ్రీనివాస్ మాత్రం ప్రస్తుతం ఎటు తేల్చుకోలేక తటస్థంగా ఉండాలని భావిస్తున్నారని సమాచారం.కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మతో ఇటీవల గ్రంథి ప్రధాన అనుచరులు భేటీ అయ్యారట. త్వరలోనే ఆయన కూడా కేంద్ర మంత్రితో సమావేశమై రాజకీయ భవిష్యత్తుపై చర్చిస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే జనసేన ముఖ్య నేతలతో కూడా విస్తృత పరిచయాలు ఉండటంతో జనసేనలో చేరే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం రాజకీయంగా జరుగుతున్న పరిణామాలను విశ్లేషిస్తున్న మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ ఏ పార్టీలో చేరితే తన రాజకీయ భవిష్యత్ బాగుంటుందనే దానిపై సమాలోచనలు చేస్తూనే భీమవరం నియోజకవర్గం అభివృద్ధిపై ఫోకస్ పెట్టారంట. భీమవరం సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చేలా కార్యచరణ రూపొందించుకుంటున్నారని ఆయన అనుచరులు చెప్తున్నారు.భీమవరం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండు సార్లు గెలిచారు గ్రంథి శ్రీనివాస్. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి తొలిసారి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం నుంచి పోటీ చేయాలనుకున్నా టికెట్ దక్కలేదు. దాంతో ఆయన 2011లో వైసీపీలో చేరారు. ఆ తర్వాత 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మాత్రం ఆయన గెలిచి సత్తా చాటినా 2024లో జరిగిన ఎన్నికల్లో మరోసారి ఓటమిని చవిచూశారు.

మే నెలలో నిర్ణయం ప్రకటించే అవకాశం..?

2024 ఎన్నికల్లో ఓటమి తరువాత కొన్నాళ్ళ పాటు మౌనంగా ఉన్న గ్రంథి శ్రీనివాస్ చివరకు వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఆ వెంటనే ఆయన టీడీపీలోకో లేక జనసేనలోకో వెళ్తారని అంతా భావించినా అవేమీ జరగలేదు. అయితే ఆయన ఏ పార్టీలో చేరతారనేది వచ్చే నెలలో ఓ కీలక ప్రకటన చేస్తారంటూ జిల్లా రాజకీయాల్లో తెగ చర్చ జరుగుతోంది. అయితే తాను వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి పోటీ చేస్తే ఫ్యూచర్ బాగుంటుందన్నది గ్రంథి ఆలోచించుకునే సరైన నిర్ణయం తీసుకొని మే నెలలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తారని ఆయన వర్గం అంటోంది. దీంతో గ్రంథి ఏ పార్టీలో చేరతారనేది మేలో ఓ క్లారిటీ వస్తుందని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది.

# అడుగడుగునా ఉల్లంఘనలే..

హైదరాబాద్,జీహెచ్‌సీ నుంచి ఎలాంటి అనుమతులు లేవు.. పేదలకు కేటాయించిన వాంబే గృహాలను కొనుగోలు చేసేందుకు వీలులేక అడ్డదారిలో ఉంది. కొనుగోలు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఏకంగా ఆరంతస్తుల్లో భవన నిర్మాణం.. అక్రమ నిర్మాణాన్ని కూల్చేయాలని హైకోర్టులో ఆదేశాలు. జీహెచ్‌సి అధికారులు, అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడం పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. ఏకంగా రాష్ట్ర శాసనసభలో సైతం ఈ స్థానిక ఎమ్మెల్యే లేవనెత్తినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండలం ఫిలింనగర్‌లోని గౌతమ్‌నగర్‌లో బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన బీజేపీ నేత.వెంకటరెడ్డి గత దాదాపు 180 గజాల్లో 6 అంతస్తుల భవనాలు ఉన్నాయి. ఈ స్థలంలో గతంలో పేదల కోసం (బీపీఎల్) వాంబే ఇండ్లు ఉండేవి. ఎస్సీ, ప్రభుత్వ బీసీలకు చెందిన పేదలకు గతాల హాయంలో ఇచ్చిన ఇళ్లను బీజేపీ నేత వెంకట్‌రెడ్డి అక్రమంగా కొనుగోలు చేయడంతో పాటు ఈ స్థలంలో సుమారు 60 గజాలను జీవో 59 కింద తన భార్య నర్మద పేరుతో క్రమబద్ధీకరణ చేయించుకున్నారు. నిబంధనల ప్రకారం వాంబే గృహాలను లబ్దిదారుల కుటుంబాలు మాత్రమే ఉపయోగించుకోవాలి తప్ప వేరేవారికి అమ్మరాదని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అయినా తప్పుడు సమాచారం ఇచ్చి 60 గజాలను జీవో 59 కింద క్రమబద్ధీకరణ చేయించుకున్న వెంకట్‌రెడ్డి మిగిలిన కనెక్ట్‌కుని ఇటీవల బహుళ అంతస్తుల భవనాన్ని సాధించాడు.దీంతో బస్తీవాసులు జీహెచ్‌టీకి, షేక్‌పేట మండల తహసీల్దార్‌కు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టారు జీహెచ్‌పీ టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి అక్రమ నిర్మాణాలను ఉపేక్షిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పాటు ఇటీవల స్థానికంగా నివాసం ఉంటున్న కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించగా అక్రమదారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జీహెచ్‌క్ యాక్ట్ ప్రకారం కూల్చివేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టుతో సహా చేశారు. అయితే నిర్మాణదారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో 15 రోజుల్లో కూల్చివేతలు చేపడతామని స్పీకింగ్ ఆర్డర్స్ జారీ చేశారు. అయితే అధికారులను తుంగలో తొక్కిన నిర్మాణదారులు పనులు కొనసాగుతున్నాయి. ఆదేశాలు జారీ చేసి రెండునెలలు గడిచాయి ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు అధికారుల వ్యవహారశైలిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వ్యక్తం చేస్తున్నారు. పేదవాడు చిన్నతప్పు జేసీబీలతో విరుచుకుపడే జీహెచ్‌సీ, అధికారులు రాజకీయనాయకులు చేస్తున్న అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు. తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జీహెచ్‌సీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, అధికారుల తీరుపై ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ప్రస్తావించడం. ఇదిలా ఉండగా మొత్తం స్థలంలో 60గజాల జీవో 59 కింద క్రమబద్ధీకరణ చేయించుకున్న వెంకట్‌రెడ్డి మరో 120 గజాల ప్రదర్శన లబ్దిదారుల నుంచి అక్రమంగా తీసుకున్నట్లు అధికారుల విచారణలో తేలింది. ఇప్పటికే షేక్‌పేట మండల సిబ్బంది ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి నివేదికను పంపించారు. సదరు స్థలంలోని బిల్‌ను సీజ్ చేయాల్సిన అధికారులు కాలయాపన

## ప్రభుత్వం పడిపోవాలని కోరుకుంటున్నదెవరు?

హైదరాబాద్, తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పడిపోవాలని కొంతమంది కోరుకుంటున్నారా? మాకొద్దీ కాంగ్రెస్ సర్కార్ అని అంటున్నారా? ఎవరిని ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు? రేవంత్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అవసరమైతే సాయం కూడా చేస్తామని ఆ కొందరు అంటున్నారా? మరో మూడున్నరేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగాలని గులాబీ బాస్ కేసీఆర్ కోరుకుంటుంటే.. ఇలాంటి సమయంలో అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ తెలంగాణలో హాట్ టాపిక్ గా మారాయి?బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో మంటలు రేపుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ సర్కార్ ను పడగొట్టడానికి అవసరమైతే తాము సాయం చేస్తామని బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కోరుకుంటున్నారని ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో చర్చనీయాంశంగా మారాయి.

పడగొట్టాలనుకుంటున్న ఆ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ఎవరు?

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటున్న ఆ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ఎవరని ఇటు ప్రభుత్వం పెద్దలు, అటు ప్రతిపక్షాలు కూడా ఆరా తీస్తున్నాయంట. మరో మూడున్నరేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగాలని కొద్దిరోజుల క్రితం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సమయంలో అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇంట్రస్టింగ్గా మారాయి.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల కొనుగోలుకయ్యే ఖర్చు భరిస్తాం?

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలోని బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు విసుగు చెందుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా తొగుట మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయవర్గాల్లో తీవ్ర కలకలమే రేపుతున్నాయి. ప్రభుత్వ విధానాల పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న పారిశ్రామికవేత్తలు, బిల్డర్లు అవసరమైతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని.. అంతేకాదు వాటికయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని వారు తనతో చెప్పినట్లు తొగుట సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పెద్ద బాంబే పేల్చారు.తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసంతృప్తి తీవ్రంగా ఉందన్నారు. పిల్లల నుండి పెద్దల వరకు ఏ ఒక్క వర్గం కూడా రేవంత్ సర్కార్ పట్ల సంతృప్తిగా లేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే దాని గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని.. ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ పడిపోయింది?

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన ఈ హాట్ కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి. ప్రభాకర్ రెడ్డి చెబుతున్నట్లు నిజంగానే బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అంత కోపంగా ఉన్నారా అన్న చర్చ రాజకీయవర్గాల్లో మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందని, దానికి తోడు హైడ్రా వల్ల నిర్మాణ రంగం నీరుగారిపోయిందని వారు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇదే సమయంలో పారిశ్రామిక రంగం సైతం చతికిలపడిపోయిందని, ప్రభుత్వానికి సరైన ఇండస్ట్రియల్ పాలసీ లేనందువల్ల పారిశ్రామికవేత్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే చర్చ జరుగుతోంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తోంది.

## ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన...

అమరావతి,ఏపీ ఫైబర్ నెట్కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు

శ్రీశైలం,నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !



వాషింగ్టన్:ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

# బీజేపీ విద్వేష రాజకీయాలకు కాంగ్రెస్ మార్క్ చెక్




న్యూఢిల్లీ,భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన తరుణంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు పోరాడాల్సిన పరిస్థితులు దేశంలో ఏర్ప డ్డాయి. బీజేపీ రాజ్యాంగ లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ, డా.బీఆర్. అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగిస్తూ నియం తృత్వ పాలన సాగిస్తోంది. సామాజిక న్యాయానికి తిలోదకాలిస్తూ ప్రమాదకరంగా పాలిస్తున్న బీజేపీకి అడ్డుకట్ట వేయాల్సిన ఆవశ్యకత ఆసన్నమైంది.వందేళ్లకు పైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీలోని నాయ కులు దేశం కోసం బలిదానాలు చేస్తే బీజేపీ వారిని అవమానుపరుస్తోంది. గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ అహింసా మార్గాన్ని అనుసరిస్తుంటే బీజేపీ పాలకులు దౌర్జన్యాలు, హింసను అనుసరిస్తున్నారు. కాంగ్రెస్ జాతీయవాదం ప్రజాస్వామ్యానికి పట్టం గడితే, బీజేపీ జాతీయవాదం విద్వేషాలను రగిలిస్తోంది. మనుస్మృతిని ఆరాధించే బీజేపీ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతూ బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు ఆరాధ్యమైన డా. బీఆర్ అంబేద్కర్ని అవమానిస్తోంది.

ఈ వర్గాలకు సమన్యాయం చేసేందుకు..

దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేసేందుకు దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా మోడీ పట్టించుకోవడం లేదు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలపై వివక్ష చూపిస్తుండడంతో కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది. జనగణనను బీజేపీ వాయిదా వేస్తుండటంతో కాంగ్రెస్ తొలుత తాము అధికారంలో ఉన్న తెలంగాణలో ప్రయోగ త్మకంగా కులగణనను పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా అమలు పరిచి ఎస్సీ వర్గీకరణ ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. అంతేగాక ప్రస్తు తం రాష్ట్రంలో 56 శాతమున్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మార్చి 17వ తేదీన బిల్లును ఆమోదించి చరిత్ర సృష్టించింది. కానీ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కూడా మత కోణంలోనే చూస్తూ బీజేపీ బడుగు బలహీనవర్గాలకు అన్యాయం చేస్తుంది. ముస్లింలను బీసీల్లో కలిపారనే కుంటి సాకుతో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు దక్కకుండా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్దత కల్పించడం లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలు బీసీల్లో లేనిది తెలంగాణలో ఎందుకు ఉండకూడదు?

ఆ నేతల వారసత్వాన్ని అందిపుచ్చుకొని..

పేద ప్రజల సంక్షేమం, లౌకికవాదం, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుంటే బీజేపీ మాత్రం ఒంటెత్తు పోకడలతో పాలన సాగిస్తుంది. ఒకే దేశం ఒకే ఎన్నిక తీసుకొచ్చేందుకు కుట్రలు పన్నుతుండటంతో పాటు, జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేసి దక్షిణాదికి అన్యాయం చేసేలా దేశంలో విభజన రాజకీయాలకు పాల్పడుతోంది. అంతేకాకుండా ముస్లిం మైనార్టీలపై కక్షగట్టి తాజాగా వివాదాస్పద వక్ఫ్ బోర్డు చట్టానికి సవరణలు చేసి ముస్లిం సోదరుల్లో అభద్రతా భావం సృష్టించింది. బీజేపీ వైఖరితో దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిన దశలో బెళగావిలో సీడబ్ల్యూసీ పిలుపు మేరకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాలను ఇప్పటికే పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వీటిని మరింత ఉధృతంగా చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. అహ్మదాబాద్ వేదికగా నిర్వహించిన ఏఐసీసీ సమావేశాల్లో దేశం కోసం పోరాడిన గాంధీ, నెహ్రూ, పటేల్, ఇతర నేతలను స్ఫూర్తిగా తీసుకొని బీజేపీ ప్రజాసామ్య వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలని కాంగ్రెస్ పిలుపిచ్చింది. దేశంలో విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని సమావేశం తీర్మానించింది. విభజన రాజకీయాల్లో పేరుగాంచిన బీజేపీ స్వాతంత్ర సమరయోధులను కూడా విడదీస్తూ గాంధీ, నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలున్నాయని సృష్టించిన అపోహలకు వ్యతిరేకంగా ఆ నేతల వారసత్వాన్ని అందిపుచ్చుకొని, వారి అడుగుజాడల్లో అహింసా మార్గాల్లో పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమైంది. దేశానికి ప్రమాదకరంగా మారిన బీజేపీ పాలనకు చరమగీతం పాడేందుకు పోరాడుతున్న కాంగ్రెస్కు, రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు చేదోడుగా నిలవాలి.

# ధాన్యం సేకరణలో పొరుగు కూలీలు

నిజామాబాద్, జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు.

## అటకెక్కిన మొక్కల పెంపకం

నిజామాబాద్,తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమ ంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల,ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, ని మ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ద పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.

## హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

న్యూయార్క్, అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి సుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది.శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదన్న కారణంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్హౌజ్ పంపింది. క్యాంపస్లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ- పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల పక్రియలో మార్పులు చేయాలని వైట్హౌజ్ కోరింది. కానీ ట్రంప్ సర్కారు చేసిన అభ్యర్థనను హార్వర్డ్ యూనివర్సిటీ- తిరస్కరించింది. తమపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని హార్వర్డ్ వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విధానాలను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు చేసిన సూచనను వ్యతిరేకించిన తొలి వర్సిటీగా హార్వర్డ్ నిలిచింది. యూద విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ప్రఖ్యాత యూనివర్సిటీలన్నీ విఫలం అవుతున్నాయని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. గాజా యుద్ధం , ఇజ్రాయిల్కు మద్దతు ఇవ్వడం వంటి అంశాల నేపథ్యంలో అమెరికాలోని వర్సిటీల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం చేసిన డిమాండ్లకు తలొగ్గడం లేదని హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలన్ గార్బర్ ఓ లేఖలో తెలిపారు. డిమాండ్ల అంగీకరించకుంటే ఆర్థిక సాయం అందదని ప్రభుత్వం హెచ్చరించిందని ఆయన చెప్పారు.

## మళ్లీ అటకెక్కిన క్యాబినెట్ విస్తరణ

హైదరాబాద్, రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ రేపో మాపో అనుకుంటున్న దశలో మరోసారి వాయిదా పడటంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఉడుము మూతికి తేనె పూసి కొండలు ఎక్కించినట్టుగా.. 4o2 ఫార్ములా మంత్రివర్గ విస్తరణతో ఔత్సాహికులను ఊరడిద్దామనుకున్న అధిష్ఠానానికి ఆశాభంగమే ఎదురైంది. సీనియర్ నేత జానారెడ్డి అధిష్ఠానానికి లేఖ కారణంగానే విస్తరణ ప్రక్రియకు బ్రేకులు పడినట్టు భావిస్తున్నారు. ఆ లేఖలో ఏం రాశారో కచ్చితంగా బయటకు రాలేదుగానీ, దాని ప్రభావం మాత్రం గట్టిగానే కనిపిస్తున్నది. కసరత్తు లేకుండా కూర్పు జరిగితే ప్రభుత్వ మనుగడ ప్రమాదంలో పడటం ఖాయమని ఆయన హెచ్చరించి ఉంటారని గాంధీభవన్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ర్వేరుగా జాబితాలు

మంత్రివర్గంలో ఆరు స్థానాలు ఖాళీ ఉండగా దాదాపు 30మంది ఔత్సాహికులు పోటీపడుతున్న విషయం తెలిసిందే. అధిష్ఠానం దూత మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చి దాదాపు 20రోజులు ఇక్కడే మకాం వేసి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆమె నుంచి అందిన సిగ్నల్ మేరకే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి తదితరులు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో కూర్పుపై చర్చించి వచ్చారు. ఈ నలుగురిలో ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు కలిసి ఒక జాబితా, భట్టి విక్రమార్క, ఉత్తమ్కుమార్రెడ్డి వేర్వేరుగా చెరో జాబితా కాంగ్రెస్ అధిష్ఠానానికి ఇచ్చినట్టు తెలిసింది.

జానారెడ్డి లేఖలో ఏముందో..

నల్లగొండ జిల్లా నుంచి ఒక్క రాజగోపాల్రెడ్డికి మంత్రి పదవి ఇవ్వటం వలన ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్సాగర్రావుకు, వరంగల్ జిల్లా నుంచి దొంతి మాధవరెడ్డికి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్రెడ్డి రంగారెడ్డికి చెక్ పెట్టినట్టు అవుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇది నూటికి నూరుపాళ్లు ముఖ్యనేత రాజకీయ వ్యూహమేనని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పార్టీ సీనియర్ నేత జానారెడ్డి రాసిన లేఖ ఆ పార్టీలో కాకరేపుతున్నది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు అసలు మంత్రివర్గంలో ప్రాధాన్యం లేకుండా పోయిందని, ఈ రెండు జిల్లాలు రాష్ట్రంలో ప్రధానమని ఆయన లాజికల్ పాయింట్ లేవనెత్తారట. కానీ ఈ ఒక్క పాయింట్తోనే పార్టీలో ఇంత వేడి పుడుతున్నదంటే కాంగ్రెస్ నేతలు ఎవరూ నమ్మటం లేదు. కొత్త మంత్రులను ప్రమాణ స్వీకారానికి పిలుద్దామని డేట్ ఫిక్స్ చేసుకున్న అధిష్ఠానం జానారెడ్డి ఇచ్చిన షాక్తో.. విస్తరణకు బ్రేక్ వేసిందంటే లేఖలో ఇంకేదో ప్రస్తావించి ఉంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అనుమానిస్తున్నాయి.

ఒక్క గొడుగు కిందికి అసంతృప్తవాదులు

మంత్రి పదవులకు ఆశపడి గోడ దూకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎవరూ పట్టించుకోలేదని, వారి చేత రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు వెళ్లకుండా ఉండటమే వారికి లభించే గొప్ప పదవి అన్నట్టు పరిస్థితి ఉన్నదనే ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో అసంతృప్తివాదులు అంతా ఒక్క చోట కలిస్తే 20 మంది అవుతున్నారని ఢిల్లీ కాంగ్రెస్కు నివేదికలు అందినట్టు తెలిసింది.

# సమాచార హక్కు చట్టం కమిషనర్ పదవుల భర్తీ ఎప్పుడు?



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్‌లో ముఖ్య కమిషనర్, కమిషనర్ల పదవుల భర్తీపై సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు కావడం లేదు. సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నా ప్రభుత్వాలకు పట్టింపు లేదు. 6 వారాల్లో ఎంపిక పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో ఆదేశించింది కూడా. కమిషనర్లు లేకపోవడంతో వేలాది అప్పీళ్లు రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ లో పేరుకుపోయాయి. ఇదే అదునుగా ప్రభుత్వ అధికారులు.. ప్రజలు అడిగిన దరఖాస్తులకు సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో ముఖ్య కమిషనర్, కమిషనర్ల పోస్టులు రెండు సంవత్సరాలకు పైగా ఖాళీగా ఉన్నాయి. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం గతేడాది తెలంగాణ ప్రభుత్వం జూన్ నెలలో నోటిఫికేషన్ జారీ చేసి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. పలువురు న్యాయవాదులు, జర్నలిస్టులు, పదవీ విరమణ చేసిన అధికారులు దరఖాస్తు సమర్పించారు. ఈలోపు అసెంబ్లీకి ఎన్నికలు జరగడం, కొత్త ప్రభుత్వం రావడంతో ఆలస్యం అయింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు దరఖాస్తుల వడపోత కార్యక్రమం జరగలేదు.ఏప్రిల్ 5వ తేదీన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెలక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. లోకాయుక్త, ఉప లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్, రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ పదవులపై సెలెక్షన్ కమిటీ సమావేశాలు సచివాలయంలో జరిగాయి. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష నేత కే చంద్రశేఖర్ రావు హాజరుకావాల్సి ఉన్నా.. ఆయన రాలేదు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క హాజరయ్యారు. అయితే ఈ సమావేశంలో సమాచార హక్కు మినహా మిగతా పదవులకు కమిటీ సమావేశం అయ్యింది. రాష్ట్ర సమాచార హక్కు ముఖ్య కమిషనర్ పదవి కోసం ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పోటీపడ్డారని తెలుస్తున్నది. వాస్తవానికి ఆమె పదవీకాలం ఈ నెలాఖరు వరకు ఉన్నప్పటికీ, సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె సన్నిహితులు వ్యాఖ్యానించారు. ఏమైందో ఏమో కానీ ముఖ్యమంత్రి సమాచార హక్కు ముఖ్య కమిషనర్, కమిషనర్ పదవుల భర్తీకి అంతగా ప్రాముఖ్యం ఇవ్వలేదు.శాంతికుమారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేందుకే కమిటీ సమావేశం నిర్వహించలేదని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి పేషీలో పనిచేస్తున్న అఖిల భారత సర్వీసు అధికారి మరో నాలుగు నెలల్లో పదవీ విరమణ చేస్తున్నారని, ఆ తరువాత సమాచార హక్కు కమిషన్ పదవులకు కమిటీ భేటీ ఉండవచ్చని అంటున్నారు. రాష్ట్రంలో సమాచార హక్కు కమిషనర్ల పదవీ కాలం 2023 ఫిబ్రవరిలో ముగిసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరిని కూడా నియమించలేదు. ఇప్పటి వరకు ఇరవై వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఇక అప్పీళ్ల సంగతి చెప్పనక్కర్లేదు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నా భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. వారం రోజుల్లో ఎన్ని దరఖాస్తులు అందాయో తెలియచేయాలని, ఆ తరువాతి వారం లో అభ్యర్థుల పరిశీలన పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించి. ఆరు వారాల్లో సెలక్షన్ కమిటీ సమావేశమై ముఖ్య కమిషనర్, కమిషనర్ల పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ లు సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

# అమరావతి,పోలవరంపై ఏది నిజం? ఏది అబద్ధం?

అమరావతి,అమరావతిపై ఏదో జరుగుతోంది. వైసీపీ కుట్ర చేస్తోందని టీడీపీ అంటోంది. రైతుల భూములను పక్కదారి పట్టిస్తున్నారని ప్రతిపక్షం విమర్శిస్తోంది. రాజధాని భూముల ధరలు తగ్గిపోతున్నాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అసత్య ప్రచారాన్ని గుర్తించిన మంత్రి నారాయణ వెంటనే రంగంలోకి దిగారు. రాజధాని ప్రాంతంలో పర్యటించారు. అమరావతిపై అనవసరంగా అపోహలు సృష్టిస్తున్నారని.. పరిశ్రమలు రావాలంటే అదనపు భూమి అవసరం అన్నారు మంత్రి నారాయణ. రాజధానిపై సీఎం చంద్రబాబు లాంగ్ విజన్‌తో ఉన్నారని చెప్పారు.

**సచివాలయ టవర్లకు టెండర్లు..**

కేబినెట్ నిర్ణయం మేరకు.. అమరావతిలో సచివాలయ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్‌డీఏ. టవర్ 1, టవర్ 2 కోసం 1,897 కోట్లు.. టవర్ 3, టవర్ 4 నిర్మాణం కోసం 1,664 కోట్లతో టెండర్లను ఆహ్వానించింది. అలాగే %నూణ% ఆఫీసుల కోసం 1,126 కోట్లతో మరో టవర్ కట్టేందుకు కూడా టెండర్ పిలిచింది. మొత్తం రూ.4,668 కోట్ల ఖర్చుతో 5 టవర్లు కట్టేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది.

**ఆర్థిక సంఘానికి సీఎం ప్రజెంటేషన్**

ఏపీ సీఎం చంద్రబాబుతో 16వ ఆర్థిక సంఘం సమావేశమైంది. ఆ బృందానికి సచివాలయంలో ఫొటో ఎగ్జిబిషన్‌తో ఏపీ అవసరాలను వివరించారు. రాజధాని, పోలవరం నిర్మాణం, పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్రం నుంచి రావాల్సి నిధులు, ప్రత్యేక సాయంపై నివేదిక ఇచ్చారు. విజన్ 2047, ప్రభుత్వ పాలసీలను అరవింద్ పనగారియా నేతృత్వంలోని ఆర్థిక సంఘానికి వివరించి చెప్పారు సీఎం చంద్రబాబు.

**మూడేళ్లలో అమరావతి పూర్తి**

భూములు ఇచ్చిన రైతులు భయపడాల్సిన పని లేదని.. ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తేల్చి చెప్పారు. అధికారుల భవనాలను ఏడాదిలో కంప్లీట్ చేస్తామని చెప్పారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్డును ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని అన్నారు. అమరావతిలో 68 నిర్మాణాలకు గాను.. రూ.42,360 కోట్ల విలువైన టెండర్లను ఇప్పటికే పిలిచామని స్పష్టం చేశారు. మొత్తంగా రాజధానిలో రూ.64,912 కోట్లతో 92 నిర్మాణాలు చేపడతామని మంత్రి చెప్పారు.



మెగా సిటీ.. మెగా ఎయిర్‌పోర్ట్

అమరావతి, విజయవాడ, గుంటూరు, తాడేపల్లి.. ఈ నాలుగు ప్రాంతాలను కలిపి మెగా సిటీగా రూపొందించే మాస్టర్ ప్లాన్‌ను సీఎం చంద్రబాబు రెడీ చేశారని నారాయణ తెలిపారు. ఈ మెగాసిటీకి అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 5 వేల ఎకరాలు అవసరం కానుందని చెప్పారు. భూముల ధరలు పెరగాలంటే స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని.. అందుకు విదేశాల నుంచి ఫ్లైట్ కనెక్టివిటీ ఉండాలని అన్నారు. వందేళ్ల అవసరాలకు సరిపడేలా.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో అమరావతిలో విమానాశ్రయం నిర్మించాలనేది చంద్రబాబు ఆలోచన అని చెప్పారు.

**పోలవరంలో కేంద్ర బృందం**

అటు.. పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం పర్యటించింది. మట్టి, రాతి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించనుంది. మూడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ప్రాజెక్టులో గ్యాప్ 1, గ్యాప్ 2, డయాఫ్రం వాల్ తో పాటు దండంగి, మట్టి డంపింగ్ ప్రాంతాల్లో నమూనాలు సేకరించనుంది. భారీ నిర్మాణాల వినియోగానికి ఆ మట్టి ఎంతవరకు అనుకూలమో పరీక్షించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర జలసంఘానికి నివేదిక ఇవ్వనుంది నిపుణుల టీమ్.

**పోలవరం వడివడిగా..**

పోలవరంలో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 49 పునరావాస కాలనీల నిర్మాణాలకు పాత కాంట్రాక్టులను ఇప్పటికే రద్దు చేశారు. త్వరలోనే కొత్త టెండర్లు పిలవనున్నారు. 6 నెలల్లో పెండింగ్ పనులు పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

న్యూఢిల్లీ, ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర



నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

# ప్రజాపాలనలో ఇతర రాష్ట్రాలకు విస్తరించిన సింగరేణి



హైదరాబాద్, సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా లో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహాత్మా జ్యోతి రావ్ ఫూలే ప్రజా భవన్ నుంచి నేడు ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక గర్వకారణమన్నారు. ఈ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్లు వివిధ కారణాల రీత్యా ప్రారంభానికి నోచుకోలేదని చెప్పారు.

**ప్రజాప్రభుత్వం కృషితో**

ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రజా ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోగలిగామన్నారు. దీంతో ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్థి బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.

**అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి**

గత ఏడాది జులైలో తాను ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని భట్టి అన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు.

**ఒడిశాలో బొగ్గు గని ప్రారంభించడం చరిత్రాత్మకం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి శుభాకాంక్షలు తెలిపారు.

**సీఎం, డిప్యూటీ సీఎం చొరవతో**

నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వల్ల నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా.. నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ దేశీయ భాషే..దానిని తిరస్కరించే అధికారం లేదు



న్యూఢిల్లీ, సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత

# కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఈడీ ఏర్పాటు..

లక్నో:గురుగ్రామ్ భూమి కేసుకు సంబంధించి వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా బుధవారం వరుసగా రెండో రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు హాజరయ్యారైన విషయం తెలిసిందే.ఈ అంశంపై తాజాగా యూపీ ఎంపీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏర్పాటు అయ్యిందని, ఇప్పుడు అదే సంస్థ నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ ఈడీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జిషీటు దాఖలును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే.ఒడిశాలో పర్యటనలో ఉన్న అఖిలేష్ యాదవ్ ఈ అంశంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. బీజేపీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ మోడల్ ఏ మేరకు విజయం సాధించిందని అడిగిన ప్రశ్నకు అఖిలేష్ బదులిచ్చారు. యూపీలో రెండు ఇంజిన్లు వేర్వేరు లైన్లలో వెళ్తున్నాయని విమర్శించారు. ఒడిశాలో ఏం జరుగుతోందనే విషయం తనకు తెలియదని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అనుకున్నంత స్థాయిలో ఫలితాలు లేవన్నారు.మరోవైపు ఈడీ విచారణపై రాబర్ట్ వాద్రా స్పందించారు. "నిత్యం ప్రజల కోసం పోరాడే గాంధీ కుటుంబంలో నేను భాగం. దాంతో సహజంగానే నన్ను, మా కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుంది.



సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై వారు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మీరు ఎంతగా ఇబ్బంది పెడితే.. మేం అంతగా బలపడతాం. మాకు ఎదురయ్యే ప్రతిసవాలును దాటుకొని ముందుకు వెళతాం. కానీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు వాటిని దుర్వినియోగం చేస్తుండటంతో ఇక ప్రజలు ఆ సంస్థలను విశ్వసించరని నా అభిప్రాయం. " అని వాద్రా మీడియాతో వెల్లడించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com